ChimataMusic.com
Patha Patala Parnasala

# చీరలెత్తుకెళ్ళాడా చిన్నికృష్ణుడు.. చిత్తమే దోచాడీ చిలిపికృష్ణుడు

**చిత్రం: చిలిపి కృష్ణుడు (ఆ978)**

**పాడినవారు: బాలు, సుశీల**

**సంగీతం: కె.వి. మహదేవన్**

**గీత రచయిత: ఆచార్య ఆత్రేయ**

---

పల్లవి:

చీరలెత్తుకెళ్ళాడా చిన్నికృష్ణుడు.. చిత్తమే దోచాడీ చిలిపికృష్ణుడు

చీరలెత్తుకెళ్ళాడా చిన్ని కృష్ణుడు.. చిత్తమే దోచాడీ చిలిపికృష్ణుడు

చూడబోతే వాడెంతో మంచివాడు.. వాడికన్న వీడే మరీ కొంటెవాడు

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

మల్లెపూల పడవలో..

ఆఆ..ఆఆఆ

మంచుతెరల మాటులో

ఆఆఆఆ.. ఈతినీటి పోటులా మాట వినని వయసులో

మల్లెపూల పడవలో.. మంచుతెరల మాటులో

ఈతినీటి పోటులా మాట వినని వయసులో

నీవే నా మురళివని పెదవి జేర్చినాడు

నీవే నా మురళివని పెదవి జేర్చినాడు

ఆ పెదవి మీద తన పేరు రాసి చూసుకున్నాడు

చీరలెత్తుకెళ్ళాడా చిన్నికృష్ణుడు.. చిత్తమే దోచాడీ చిలిపికృష్ణుడు

__చరణం 2:__

మబ్బు చీర కట్టిందీ ఆకాశం

మెరుపు చూపు విసిరిందీ నీ కోసం

మబ్బు చీర కట్టిందీ ఆకాశం

మెరుపు చూపు విసిరిందీ నీ కోసం

తళుకులే చినుకులుగా చిలుకుతుంది వర్షం

తళుకులే చినుకులుగా చిలుకుతుంది వర్షం

తడిసిపోయి యవ్వనం.. వెదుకుతుంది వెచ్చదనం

చీరలెత్తుకెళ్ళాడా చిన్నికృష్ణుడు.. చిత్తమే దోచాడీ చిలిపికృష్ణుడు

__చరణం 3:__

పొన్నచెట్టు నీడలో..

ChimataMusic.com
Patha Patala Parnasala

ఓ..ఊఓ ఓఓ ఓ

ఎన్ని ఎన్ని ఊసులో..

ఆఆ ఆ ఆఆ.. వెన్నముద్ద బుగ్గలో ఎన్ని ఎన్ని ముద్దులో

పొన్నచెట్టు నీడలో.. ఎన్ని ఎన్ని ఊసులో

వెన్నముద్ద బుగ్గలో ఎన్ని ఎన్ని ముద్దులో

నీవే నా రాధవు ఆనాటి రాసక్రీడలో

నీవే నా రాధవు ఆనాటి రాసక్రీడలో

నీవే నా రాగం ఈనాటి ప్రణయగీతిలో

చీరలెత్తుకెళ్ళాడా చిన్నికృష్ణుడు.. చిత్తమే దోచాడీ చిలిపికృష్ణుడు

చూడబోతే వాడెంతో మంచివాడు.. వాడికన్న వీడే మరీ కొంటెవాడు